విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 02 సెప్టెంబరు 2024 8 పేజీలు

కుంభవృష్టితో అతలాకుతలం...

- సహాయక చర్యలో నిమగ్నమైన రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం
- పొంగి పొర్లుతున్న రామిలేరు, తమ్మిలేరు వాగులు
- జాతీయ రహదారిపైకి భారీగా చేరిన వరద నీరు
- 9 గంటల పాటు నిలిచిపోయిన వాహన రాకపోకలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రకృతి కన్నెర చేసింది... గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ కుంభవృష్టితో ఏలూరు జిల్లా అతలాకుతలమైంది... జిల్లా వ్యాప్తంగా చుట్టి ఉన్న రామిలేరు, బుడమేరు, తమ్మిలేరు వాగులు పొంగడంతో జాతీయ రహదారిపై వరద నీరు చేరి గంటలకు కొద్ది వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. దీంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి లోతట్టు ప్రాంత ప్రజలను రెవిన్యూ, పోలీసు యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అలాగే జిల్లాలో వేలాది ఎకరాలు వరద ముంపునకు గురైయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఆరా తీశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి జరగకుండా చూడాలని ఆదేశించారు. ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి ఆదివారం శనివారపు పేట కాజ్వే వద్ద తమ్మిలేరు వరద ఉధృతిని పరిశీలించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలు గురించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 85 మంది వివిధ ప్రాంతాల్లో వరదల్లో చిక్కుకొని ఉండగా వారందరినీ అధికారులు సురక్షితంగా రక్షించారు. అదే విధంగా ఆగస్టు 31వ తేదీ ఒక్క రోజులోనే పెదపాడు మండలం, నూజివీడు మండలాల్లో

▶మిగతా 2లో

మునిసిపల్ అధికారులు బాధ్యతరాహిత్యం

సీపీఐ నాయకులు సాకారామకృష్ణ

విశాలాంధ్ర-పిఠాపురం: కాకినాడ జిల్లా పిఠాపురం, ప్రజా సమస్యలు, అభివృద్ధికి చర్చ వేదికైన, గౌర ప్రదమైన కౌన్సిల్ సమావేశంలో పిఠాపురం మున్సిపల్ అధికారులు తీరు బజార్ రౌడీలను తలపిస్తుందని, అధికారులు బాధ్యతగా వ్యవహరించవలసింది పోయి బజార్ రౌడీలా కొట్టుకోవడంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టా లని అవినీతి నిలయంగా మారిందని పిఠాపురం మున్సిపాలిటీ పై దృష్టి పెట్టి మున్సిపాలిటీ అధికారులుఅవినీతిని అరికట్టి పిఠాపురం అభివృద్ధి పాదు పడాలని సీపీఐ నాయకులు సాకారామకృష్ణ విచారణకు వచ్చినరాజమండ్రి రీజనల్ డైరెక్టర్ వారికి మెమోరాండ ఇవ్వడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడారు ఏదైనా సమస్య ఉంటే సామ్రస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలి గాని ఉన్నత పదవుల్లో ఉన్న అధికారులే ఇలాప్రవర్తించడం బాధాకరమని ఇలాంటిఅధికారులు ప్రజా సమస్యలు ఎలా తీర్చగలుగుతారని ఇటీవల ఏడు పోస్టులు అమ్ముకుని ఆరోపణ జరుగు తుండగా అధికారులు చైర్మన్ ఏకపక్షంగా పోస్ట్ నియామకం జరిగిపోయాయి, గతంలో మున్సిపాలిటీకి సంబంధించిన పాత ఇనుప సామాన్లు సుమారుగా 30 లక్షలకే అమ్ముకున్న అవినీతిలో డిఇ ప్రధాన పాత్ర ఉందని ఆ విషయాన్ని కౌన్సిల్లో చర్చించిన ఆ విషయం ఏమైందో తెలియదని పనులు చేయకుండానే బిల్లులు చేసుకోవడం దీనికి కొంతమంది ప్రజాప్రతి నిధులు అండగా ఉండ డం లాంటివి ఆరోపణ ఉన్నాయన్నారు. బాధ్యతలు మరిచిపోయి అధికారు లు దుర్భాషలు లాడు కుని రౌడీలా కొట్టుకుంటున్న అధికారులను విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రీజనల్ డైరెక్టరును కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఖండవల సుబ్బారావు ఉన్నారు.

బాధితులను ఆదుకుంటాం

సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

2లో

ఏఐటీయూసీ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అమలాపురం: అధిక ధరలకు వ్యతిరేకంగా సీపీఐ దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమంలో బాగంగా మనం మన జిల్లాలో నిత్యావసరాల ధరలు ప్రజలకు అందుబాటు లోకి తేవాలని కోరుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గలో ప్రచార ఆందోళన కార్యక్రమాలచేపట్టాలి సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి కామ్రేడ్ సత్తిబాబు తెలిపారు. ఈ నెల 6 జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పేద, మజ్యతరగతి ప్రజలు పాల్గొని ధరలు నియంత్రణ కోసం ప్రభుత్వాల ను డిమాండ్ చేద్దాం! సెప్టెంబరు మూడో తేదీన విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనలు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను భారీ ప్రదర్శన ను పెద్ద ఎత్తున కార్మికులోకం జయప్రదం చేయాలని సత్తిబాబు పిలుపునిచ్చారు . శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక స్థానిక నల్ల వంతెన దిగువున గల రాష్ట్ర ఉద్యమం సంఘం కార్యాలయంలో జిల్లా ఏఐటీయూసీ సమావేశం కామ్రేడ్ నిమ్మకాయల శ్రీనివాసరావు అధ్యక్షుతన

▶మిగతా 2లో

ఆపేదెవరు....?

- అడ్డగోలుగా వ్యవహరిస్తున్న టీడీపీ నేతలు
- పాలన వ్యవహారాలలో మితిమీరిన జోక్యం
- నివేదికలు తీసుకున్న చంద్రబాబు
- జిల్లా నేతలపై తీవ్ర అసహనం

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 76 రోజులు గడిచింది.గాడి తప్పిన పాలనా వ్యవహారాన్ని చక్కదిద్దుకోవడంలో సీఎం చంద్రబాబు బిజీగా కనిపిస్తున్నారు. జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, పాలనాపరమైన వ్యవహారాలను పర్యవేక్షించే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నియమాకాన్ని నేటికీ చేపట్టలేదు. దీన్ని అలుసుగా తీసుకొని కొంతమంది టీడీపీ నేతలు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు.పాలనా వ్యవహారాలలో అధికారులపై ఒత్తిడి చేస్తూ కర్ర పెత్తనం సాగిస్తున్నారు. ఏం చేసినా ఆపేదెవరు...? అడ్డుకునేది ఎవరు...? అన్నట్లు రెచ్చిపోతున్నారు. సొంత పార్టీ క్యాడర్ ను కూడా వదలకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్నీ చెప్పుకునేందుకు జిల్లాలో ఆ పార్టీకి పెద్దదిక్కు అంటూ లేకుండా పోయింది. జిల్లా నేతల తీరుపై అధినేత చంద్రబాబుకు ఫిర్యాదులు అందడంతో ఆయన తీవ్ర అసహనంతో ఉన్నట్లు సమాచారం.

పాలనా వ్యవహారాలలో కర్ర పెత్తనం...

గత ఎన్నికలలో వైసీపీని తిరస్కరించి కూటమికి ప్రజలు పట్టం కట్టారు. ఉమ్మడి పశ్చిమలో ప్రజలు ఏకపక్ష తీర్పు ఇచ్చారు. అయితే గాడి తప్పిన వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కష్టపడి ఒక్కో ఇటుక పేర్చుకుంటూ తెచ్చుకున్న మంచి పేరును జిల్లాలో కొందరు నేతలు కూల్చి వేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంతరంగిక సమావేశంలో తమ అభిప్రాయాన్ని కుండబద్దలు

▶మిగతా 2లో

కుంభవృష్టితో అతలాకుతలం...

మొదటి పేజీ తరువాయి

లో తట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న సుమారు 500 మంది ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. అలాగే నూజివీడు మండలం లో పెద్ద చెరువుకు గండి పడటంతో వరదల్లో చిక్కుకున్న 62 మందిని సురక్షితంగా పోలీసులు ఎన్డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో రక్షించారు. రామిలేరు, తమ్మిలేరు వాగులు పొంగి పొర్లడంతో ఏలూరు జిల్లాలోని హనుమాన్ జంక్షన్ నుండి ఆశ్రమం ఆసుపత్రి వరకు భారీ స్థాయిలో రెండు అడుగుల మేర వరద నీరు జాతీయ రహదారి మీదకు చేరడంతో ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా పోలీసులు గస్తీ ఏర్పాటు చేశారు. అదే విధంగా కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయిన వాహన రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ జాగ్రత్త చర్యలు పాటించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. శనివారం ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురవడంతో అర్ధరాత్రి 12 గంటల సమయానికి హనుమాన్ జంక్షన్ నుండి కలపరు టోల్గేట్ వరకు జాతీయ రహదారి మీదకు భారీగా వరదనీరు చేరింది. దీంతో హనుమాన్ జంక్షన్ నుండి నుండి ఏలూరు వచ్చే రాకపోకలను జాతీయ రహదారిలో నిలిపివేశారు. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఆదివారం ఉదయం 9 గంటల సమయానికి జాతీయ రహదారిపై తిరిగి ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తూ వాహనాల రాకపోకలకు పోలీసులు అనుమతించారు. నూజివీడు పెద్ద చెరువుకు గండి పడటంతో వరద నీరు మొత్తం నూజివీడు పట్టణాన్ని ముంచెత్తింది. దీంతో నూజివీడు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్, రహదారులు జలమయమై కాలువలను తలపించాయి. పెద్ద చెరువుకు గండి పడడంతో సుమారు 50 గృహాలు నీటిలో మునగడంతో ఆ ప్రాంత ప్రజలను జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు ఆర్డీవో భవాని శంకరి ఆధ్వర్యంలో పోలీసులు రక్షణ చర్యలు చేపట్టి ఆ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అదేవిధంగా పెదపాడు మండలం అప్పనవీడు, తాళ్లమూడి గ్రామాలు వరద నీటిలో చిక్కుకోవడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు స్వయంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూనుకున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం తెల్లవారుజాము నుండి అప్పనవీడు, తాళ్లమూడి గ్రామాల్లో ఉండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా ఈ వరద ప్రాంతాలను కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎస్పీ శివ కిషోర్ లు సందర్శించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా ఏలూరు నగరంలోని ఆశ్రమం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారిపై కూడా భారీగా వరద నీరు చేయడంతో వన్ టౌన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో వన్ టౌన్ ఎస్ఐ మదీనా భాష, సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టారు. ఏలూరులోని ఇందిరా కాలని, పోణంగి తదితర ప్రాంతం సందర్శించిన ఎస్పీ కిషోర్, జెసి ధాత్రి రెడ్డి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. కాగా వరదల నేపథ్యంలో రైలు పట్టాలపైకి వరద నీరు చేరడంతో ముందస్తు రక్షణ చర్యలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే 20 రైల్వే సర్వీసులను నిలిపివేసింది. దీంతో ఏలూరు మీదుగా విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ శివ కిషోర్ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం వరకు జాతీయ రహదారిలో వరద నీరు పొర్లుతూనే ఉంది. ఏది ఏమైనపటికీ శనివారం, ఆదివారం కురిసిన కుంభవృష్టి ఏలూరు జిల్లాకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని చెప్పవచ్చు.

ఏఐటీయూసీ బహిరంగ సభను జయప్రదం చేయండి

జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.సత్తిబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు నగరంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు 1 2 3 తేదీల్లో జరుగుతున్నాయని మూడో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సరస్వతీ పార్కు నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు మహా ప్రదర్శన జరుగుతుందని మధ్యాహ్నం మూడు గంటలకు గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుందని కార్మిక. వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనాల ని అన్నారు. విశాఖ ఉక్కు త్యాగాల మయం. అమర వీరుల త్యాగ ధనం విశాఖ ఉక్కు పరిశ్ర మను కాపాడే ఉక్కు సంకల్పంతో ఏఐటీయూసీ తో పాటు అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నాయి. ఉక్కు కార్మి కులకు సంఘీభావం ప్రకటించ దానికి ఉక్కు నగరంలో జాతీయ సమావేశాలు జరుపుతున్నామన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యు లు ఊటాల వెంకటేష్, రామిరెడ్డి చంద్రరావు, వాసంశెట్టి సత్తిరాజు లు వేదిక మీద ఆసీనులైన నారు సమావేశం లో మునిసిపల్ రంగం రవాణారంగం ఉద్యోగులు, ఆంధ్ర ఆటోవాలా యూనియన్ అమలాపురం డివిజన్, జట్టులేబర్ యూని యన్, భారతీయ కార్మిక మద్దూర్ యూనియన్ నుంచి సహాయత్తం కావాలని సమావేశం తీర్మానించింది. విశాఖపట్నం వెళ్ళేందుకు ఉదయం 4 గంటలకు అమలాపురం, కొత్తపేట, ముమ్మిడివరం రామచంద్రాపురం లో బయలుదేరి 8 గంటలకు సామర్లకోట రైల్వేస్టేషన్‌కు చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు కారిక వర్గానికి సమాచారాన్ని అందజేయాలని నిమ్మకాయల శ్రీనివాసరావు తెలిపారు.

పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత పిలుపులో భాగంగా ఆదివారం సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేట ఎన్టీఆర్ పార్కు వద్ద ప్రచార ఆందోళన కార్యక్రమం జరిగింది. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, బడ్జెట్లో నిధులు కేటాయించాలని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఆకాశంలో ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి సామాన్యునికి అందుబాటులో ఉంచేలా చేస్తానని చెప్పారు, కానీ దాన్ని అమలు చేయలేకపోయారని విమర్శించారు. మన రాష్ట్రంలో 89.25 లక్షల మంది రేషన్ కార్డులు కలిగివున్నారని, మరో కోటి మంది రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారని దీన్నిబట్టి ప్రజల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వాలు తెలుసుకొని అర్హులందరికీ జనాభా లెక్కల తో సంబంధం లేకుండా రేషన్ కార్డులు అందించాలని నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, కేరళ రాష్ట్ర తరహాలో నిత్యావసర వస్తువులను సబ్సిడీ రేట్లకు చౌక దుకాణాల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని తక్షణ పరిష్కారం కోసం సీపీఐ దేశ వ్యాప్తంగా ఈనెల 1 నుండి 6 వ తేదీన వరకు ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగం అచ్యుత్ మాట్లాడుతూ ఎన్నికల్లో అధికారం కోసం అనేక వాగ్దానాలు చేస్తున్న పాలకులు గెలిచి అధికారం చేపట్టిన తరువాత ఆ వాగ్దానాలను అమలు చేయడం చేయడం లేదని విమర్శించారు. ప్రజలంతా పాలకులకు తగిన గుణపాఠం నేర్పేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, మావూరి విజయ, ఎం.ఏ.హకీం, కౌన్సిల్ సభ్యులు భజంత్రి శ్రీనివాసరావు, ఉప్పులూరి రవి, బి. కె.ప్రసాద్, కొండేటి రాంబాబు, లక్ష్మీ, భవానీ, గొర్లి స్వాతి, సాకేత్, కొల్లూరు సుధారాణిలు పాల్గొన్నారు.

ఆపేదెవరు....?

మొదటి పేజీ తరువాయి

కొట్టినట్లుగా చెప్పినట్లు సమాచారం. పాలనా వ్యవహారాలలో జిల్లా అధికారులపై కొంతమంది టీడీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. వారి మాట వినకపోతే వైసీపీ అనుకూల అధికారులని ముద్రవేసి తమదారికి తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. పోలీస్ అధికారుల బదిలీలలోను కొంతమంది నేతలు పట్టుబట్టి బదిలీలు చేయించినట్లు సమాచారం. అయితే కొంతమంది నేతల వ్యవహార తీరును ఆపార్టీ జిల్లా ముఖ్యనేతలే ఖండిస్తున్నారు. ఈ విషయాలన్నిటిపై చర్చించాలంటే అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ జిల్లా నేతలు ఆ సాహసం చేయడం లేదు.

ఇన్‌ఛార్జి మంత్రి లేరు...

సాధారణంగా జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, పాలనాపరమైన వ్యవహారాలను ఇన్ఛార్జి మంత్రులు పర్యవేక్షిస్తారు. ఆయా జిల్లాలకు సంబంధించి సమగ్ర నివేదికలను ముఖ్యమంత్రికి అందజేయడం, జిల్లాలో జరిగే రాజకీయ పరిపాలనా వ్యవహారాలను ఆయా మంత్రులు చక్కదిద్దేవారు. పాలన వ్యవహారాలకు సంబంధించి అధికారులు తమ ఇబ్బందులను ఇన్ఛార్జి మంత్రుల ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే ఆనవాయితీ ఉంది. అదేవిధంగా పార్టీపరమైన అంశాలను పార్టీ క్యాడర్ ఇంచార్జ్ మంత్రుల దృష్టికి తెస్తే, వారు నేరుగా పార్టీ అధినేతతో చర్చించి సమస్యలను పరిష్కరించడం, వారికి అండగా నిలవడం సాధారణంగా జరుగుతుంది. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా ఇన్చార్జి మంత్రుల నియమాకంపై దృష్టి సారించలేదు. అయితే ఇన్చార్జి మంత్రిగా ఎవరిని నియమించకపోవడం లోటుగా కనిపిస్తోంది. జిల్లాలో పార్టీకి పెద్దదిక్కు అంటూ లేకుండా పోయింది. ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలు ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. అయితే టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులుగా గన్ని వీరాంజనేయులు కొనసాగుతున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఈయన ఎవరికీ సర్ది చెప్పే పరిస్థితిలో లేరు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాలోని ఎమ్మెల్యేలను మంత్రులే గైడ్ చేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

జిల్లా నేతలపై బాబు అసహనం...

ఏలూరు జిల్లాలోని ఇరువురి ఎమ్మెల్యేలు అధికార దర్పం ప్రదర్శించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు అనధికార సమాచారం. మూడు రోజుల క్రితం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అసహనం వ్యక్తం చేసినట్లు గుసగుసలు వినపడుతున్నాయి. ఆ ఇరువురు ఎమ్మెల్యేలు ప్రవర్తన మితిమీరకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా మంత్రి, మిగతా ఎమ్మెల్యేల దేనని స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రవర్తన సరిగా లేని, వివాదాలకు కారకులవుతున్న ఆ ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడతానని చెప్పినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా.. ప్రజల్లో చులకన భావం ఏర్పడేలా వ్యవహరించవద్దన్నట్లు హెచ్చరించినట్లు సమాచారం.

ఈ బాధ్యత కొంతమంది కీలక నేతలకు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో జిల్లా వ్యవహారాలపై చంద్రబాబు ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటూ ఆ నివేదికల ఆధారంగానే జిల్లా నేతలపై చంద్రబాబు అసహనం ప్రదర్శించినట్లు ఆ పార్టీ నేతలే స్పష్టం చేస్తున్నారు. ఆ నేతలు తీరు మార్చుకోకపోతే చర్యలకు సిద్ధం అంటూ సంకేతాలు పంపినట్లు నాయకులు చెబుతున్నారు.

బాధితులను ఆదుకుంటాం: మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర- నూజివీడు: భారీ వర్షాలు, వరదల కారణంగా చెరువులు, కాల్వల గట్లకు గండ్లు పడకుండా గట్ల పటిష్టత కు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. భారీ వర్షాల కారణంగా నీట మునిగిన నూజివీడు పట్టణంలోని గాంధీనగర్, ఎన్టీఆర్ కాలనీ, అప్పారావు పేట, నూజివీడు మండలంలోని బత్తులవారిగూడెం, యలమందల తదితర పలు గ్రామాలలో ఆదివారం మంత్రి పార్థసారథి విస్తృతంగా పర్యటించి బాధితులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించేలా దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వర్షాలు తగ్గే వరకు ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజన, వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. చెరువులు, కాల్వలను డీసిల్టింగ్ చేయడం, గట్లను పటిష్టం చేయడం ద్వారా వర్షాల ద్వారా కలిగే నష్టాలను నివారించడం, ప్రజల కష్టాలను తీర్చడంతోపాటు వర్షం ద్వారా కురిసిన నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. చెరువులు, కాల్వగట్లపై ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. నూజివీడులోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి పరిశీలించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. నూజివీడులోని మోటుపల్లి తాతారావు జూనియర్ కళాశాల వరదనీటిలో మునగడంతో హాస్టల్ విద్యార్థులు 70 మందిని నిన్న ఉదయం సాంఘిక సంక్షేమ హాస్టల్ కి తరలించారు హాస్టల్ సందర్శించి విద్యార్థుల యోగ క్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావలసిన త్రాగునీరు బట్టలు మరియు నిత్యావసర సరుకులు బియ్యం తక్షణమే అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మందులు అందజేయమని అధికారులు కు ఆదేశించారు. మంత్రి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిరంతరం వారి యోగ క్షేమాలు పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. తదనంతరం హెల్పింగ్ హేండ్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బట్టలు, నగదు ను మంత్రి అందజేశారు.

విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం:అప్రమత్తతతో అధిక వర్షాలు కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.భీమవరం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన ఎదురయ్యే ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేందుకు స్థానిక కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ విధులకు మూడు షిఫ్ట్ లలో సిబ్బందిని నియమించి 24 గంటలు వర్షాల పరిస్థితులను సమీక్షించటం జరుగుతుందని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ ఎన్ని ఫోన్ కాల్స్ వచ్చాయి, పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏ అధికారికి సమాచారం అందించారు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కాల్ సెంటర్ కు వచ్చిన కాల్స్ ను తప్పక రిజిస్టర్ నందు చేయాలన్నారు. సిబ్బంది బదులిస్తూ ప్రధానంగా ఆకివీడు పట్టణంలో వర్షపు నీరు నిలిచిపోయి ఇబ్బంది పడుతున్నామని స్థానికుల నుండి వచ్చిన సమాచారాన్ని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేయడం జరిగిందని, వెంటనే డ్రైనేజీలకు అడ్డుపడిన చెత్తను తొలగించడానికి చర్యలు చేపట్టడంతో పరిస్థితి చక్కబడిందని తెలిపారు. ఏలూరు జిల్లా పెదపాడు మండలం నుండి ఫోన్ కాల్ రాగా సంబంధిత తాహసిల్దార్ కు సమాచారాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. వర్షం తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కంట్రోల్ రూమ్ సిబ్బందికి తెలిపారు.

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి ముంపు కారణంగా పంట నష్టపోకుండా తక్షణ చర్యలపై రైతులకు సలహాలు, సూచనలు అందజేయాలని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, కోఆర్డినేషన్ సెక్షన్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఎం. సన్యాసిరావులు ఉన్నారు.

రక్తదానం మరొకరి ప్రాణదానం

-ఎమ్మెల్యే పత్సపట్ల ధర్మరాజు

విశాలాంధ్ర - గణపవరం: రక్తదానం చేయడంవల్ల మరొకరికి ప్రాణదానమని, జనసేన అధినేత స్ఫూర్తితో రక్తదానం చేయడం అభినందనీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సపట్ల ధర్మరాజు అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని గణపవరంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజా క్షేమం కోసం ఆలోచించే నాయకుడు పవన్ కళ్యాణ్ అటువంటి గొప్ప నాయకుడి సేవా స్ఫూర్తిని నింపుకొని జనసైనికులు రక్త దాన శిబిరాలు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించటం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. గణపవరం మండలంలో 200 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పట్టి పవన్ కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీను, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సునీత, వంగ రఘు, కూసంపూడి జగపతి రాజు, సప్పా రాంబాబు, గంటా అన్నవరం, వీరంకి శ్రీను, తోట పవన్ ముత్యాల శ్రీను, సెల్ పాయింట్ ప్రసాద్, చామకూరి బాలు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే బడేటి చంటి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : స్నేహపూర్వక వాతావరణంలో ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి తాను రాజీ లేకుండా కృషి చేస్తున్నానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు 14 మంది, ఒక కో-ఆప్షన్ సభ్యురాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వారికి పార్టీ కండువాలు కప్పి, సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ అందర్నీ కలుపుకుంటూ ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి వెంట నడిచేందుకు ముందు కొచ్చామన్నారు. పార్టీలో చేరిన వారికి, టిడిపి పార్టీ క్యాడర్కు మేయర్ నూర్జహాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు జున్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాస్, పాము పద్మ, యర్రంశెట్టి నాగబాబు, గూడూరి ఆదిలక్ష్మి, అన్నవనేని భారతి, గునిపూడి శ్రీనివాసరావు, ఉప్పల సుజాత సన్నీ, కత్తిరి రామ్మోహన్‌రావు, యర్రంశెట్టి సుమన్, ఈదుపల్లి కళ్యాణి దేవి, మహ్మద్ ఇలియాస్ పాషా, నున్నా స్వాతి శ్రీ దేవి, దేవరకొండ శ్రీనివాసరావు, కో - ఆప్షన్ సభ్యులు నీతా జైన్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, టిడిపి పట్టణాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్మార్ పెదబాబు, నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాదరావు, బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, బెల్లపుకొండ కిషోర్ పాల్గొన్నారు.

నష్టనివారణ లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: వరద మరింత పెరిగే అవకాశం ఉన్నందున నష్ట నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలు, వరద ముంపు పై ఆదివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్షించారు. పరిస్థితులను ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అందరు ఎమ్మెల్యేలకు, స్థానిక నాయకులకు, జిల్లా కలెక్టర్, ఎస్.పి. సంబంధిత జిల్లా అధికారులకు ఫోన్ చేసి తెలుసుకున్నారు. జిల్లా అధికారులకు ఫోన్ చేసి తగు సూచనలు చేశారు.వరద మరింత పెరిగే అవకాశం ఉన్నందున నష్టనివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య పరిస్థితుల మెరుగుకై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.విష జ్వరాలు ప్రబలకుండా తక్షణ వైద్య సేవలందించాలని,అవసరమైన మందులు,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని, వాతావరణ శాఖ వారు మరో రెండు రోజులు రెడ్ అలర్ట్ ప్రకటించినందున అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైనప్పుడు మండల కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లకు ఫోన్ చేసి తగు సహాయం పొందాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో ఎంపీ క్యాంపు కార్యాలయ ఫోన్ నెంబర్ 091 98855 19299 కి ఫోన్ చేయవసిందిగా కోరారు.

ధర్మాజీ గూడెంను మండల కేంద్రంగా చేయాలి

మేడికొండ ప్రసాదరావు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి నియోజకవర్గంలో మేజర్ పంచాయతీలో ఒకటిగా ఉన్నా ధర్మాజీగూడెంను మండల కేంద్రంగా చేయాలని నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న పోరాటం తిరిగి ప్రారంభమయింది. ఈ పోరాటాన్ని అప్పటిలో ప్రారంభించిన మేడికొండ ప్రసాదరావు తిరిగి తన నినాదంతో ముందుకెళుతున్నారు. 40 ఏళ్లగా సాగుతున్న తన నినాదానికి ముగింపు లేదని ధర్మాజీ గూడెంను మండల కేంద్రంగా చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈయన తెలిపారు. ఈ అంశం తెరమీదకు రావటంతో చర్చనీయాంశం అయ్యింది. లింగపాలెం మండలం లో ఉన్న ధర్మాజీగూడెంకు మండల కేంద్రానికి అర్హతలు ఉన్నప్పటికీ అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితులు లింగపాలెంను మండల కేంద్రంగా చేశారు.దీనిపై చాలా పోరాటాలు జరిగాయి. ఇప్పుడు ఆనాడు పోరాటంలో పాల్గొన్న మేడికొండ ప్రసాదరావు ఇప్పుడు సీనియర్ సిటిజన్ అధ్యక్షునిగా తన నినాదాన్ని ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. ధర్మాజీ గూడెంను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని దీనికి కావలసిన అన్ని అర్హతలు గ్రామానికి ఉన్నాయని ఈయన తెలిపారు. దీనికి సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం పోస్టల్ ద్వారా పంపానని వెల్లడించారు.ధర్మాజీ గూడెం కేంద్రంగా అనేక గ్రామాలు ఉన్నాయని వాటిని కలిపి ఈ గ్రామాన్ని కొత్త మండలంగా విభజించాలని ఈయన డిమాండ్ చేస్తున్నారు.ఈయన చేస్తున్న డిమాండ్ కు అనేకమంది మద్దతు పలుకుతున్నారు. వీరందరితో ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి త్వరలో వినతిపత్రం ఇస్తానని మండల కేంద్రానికి ధర్మాజీగూడెం కు ఉన్న అర్హతలను, అవసరాన్ని ముఖ్యమంత్రికి తెలియజేస్తానని తెలిపారు.

ఊరచెరువును అధికారులు పరిశీలన

విశాలాంధ్ర - ఉంగుటూరు : భారీ వర్షాలకు కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు వలన రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉంగుటూరు ఇంచార్జ్ తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్ అన్నారు. ఉంగుటూరు మండలం గోపినాథ పట్నంలో ఊర చెరువును మండల ప్రత్యేక అధికారి డివిజిఓ విజయలక్ష్మి తహసీల్దార్ దుర్గాప్రసాద్, మండల పరిషత్ సూపరిడెంట్ ఆంజనేయ బాబు కలిసి ఆదివారం పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో చెరువులు ఉధృతంగా పొంగిపొర్లితే తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి అప్రమత్తం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం ప్రాంతీయ తాపీ, వడ్రంగి, సెంట్రింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్, నెలవారి సర్వసభ్య సమావేశము, ఆదివారం స్థానిక సిపాయిపేట లో గల, యూనియన్ ఆఫీసు లో అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 5వ తేదీన జరుగు ఉచిత మెగా వైద్య శిబిరమునకు సంబంధించిన కరపత్రమును అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల శ్రీనివాసు, ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి అత్తిలి బాబి, కోశాధికారి కోడే సాయి బాలాజీ, మానవత కార్యదర్శి యర్రా ఆంజనేయస్వామి, యూనియన్ కార్యవర్గ సభ్యులు అంకం భాస్కరరావు, శెట్టి సింహాచలం, పాలూరి రాంబాబు, ఆమంచి కోటేశ్వరరావు, మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆటవిడుపు...

విశాలాంధ్ర -ఏలూరు: చేపల కోసం వల విసురుతున్న ఇతను మత్స్యకారుడు కాదు... ఏలూరు పవర్ పేటలో మోటార్ సైకిల్ మెకానిక్... ఇతనిని బుల్లెట్ మూర్తి అని అంటారు...ఆదివారం షాపునకు సెలవు కావడం, తమ్మిలేరులోకి వరద నీరు రావడంతో ఇలా వల విసిరి చేపలు పట్టాడు. 10 నిమిషాల వ్యవధిలో తెల్ల చేపలు, గురకలు, పిత్త పరిగెలు ఇతని వలలో పడ్డాయి. చేపలు ఫ్రెష్ గా ఉండటంతో తమ్మిలేరు పడమటిలాకుల వద్దకు వరద ఉధృతిని చూడటానికి వచ్చిన వారు ఆ చేపలను కొనుగోలు చేశారు.తన వలలో పడిన చేపలను విక్రయించిన ఈ బైక్ మెకానిక్ మూర్తి కేవలం పదినిమిషాలలో రూ.200 సంపాదించాడు.ఈ మాదిరిగానే మరికొందరు యువకులు వల విసిరి చేపలు పట్టారు.

సీఎం చంద్రబాబుకు అభినందనలు

విశాలాంధ్ర-లింగపాలెం:నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టి 30 ఏళ్లు అయిన సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ సీఎంకు అభినందనలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దేనని ఎమ్మెల్యే కొనియాడారు.

నేడు అన్ని విద్యాసంస్థలకు సెలవు: కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం:జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు, అంగన్వాడి సెంటర్లకు సోమవారం సెప్టెంబర్ 2వ తేదీ సెలవును ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సెలవును పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవడం

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలి: ఆర్డీవో

విశాలాంధ్ర-పెదపాడు: అప్పనవీడు హౌసింగ్ కాలనీలోని ప్రజలకు ఆదివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏలూరు ఆర్డీఓ ఎన్ ఎస్ కె ఖాజావలి అల్పాహారాన్ని అందజేశారు. తొలుత ఎన్ డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి హౌసింగ్ కాలనీలోని ప్రజలను బోటుద్వారా పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా పాల ప్యాకెట్లను కూడా అందజేశారు.

ఎస్ డిఆర్ఎఫ్ సిబ్బందిని కలెక్టర్,ఎస్పీ అభినందన

విశాలాంధ్ర-నూజివీడు:వరద ప్రవాహ సమయంలో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు అధికా రులు, సిబ్బంది నిర్వహించిన పాత్రను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్.పి. కె. ప్రతాప్ శివకిషోర్, జెసి పి. ధాత్రిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావాన్ని, సేవలను అభినందిస్తూ ఎపి ఎస్ డిఆర్ఎఫ్ సిబ్బందిని ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్.పి. షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు.

వ్యాపారస్తులు ఆహార భద్రత నియమాలను పాటించాలి

విశాలాంధ్ర-ఏలూరు:ఆహార సంబంధిత వ్యాపారస్తులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ తీసుకొని వ్యాపారం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. ఆహార సంబంధిత కేసులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ కోర్టునందు విచారణ జరిగింది. ఈ సందర్భంగా 13 ఆహార సంబంధిత కేసులను విచారించారు. ఇందుకు సంబంధించి నిందితులకు రూ.1 లక్ష15వేల 510లు జరిమాన విధించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

రేషన్ బియ్యం సరఫరాను తహసీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు లో ఇంటింటికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీని ఉంగుటూరు ఇన్ఛార్జి తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్ ఆదివారం పరిశీలించారు. పంచదార, గోధుమ పిండి సబ్సిడీపై ఇస్తున్న తీరును కూడా పరిశీలించారు . ఎం డి యు షాపు నెంబర్ 46 సంబంధించిన రేషన్ డీలర్, వాహనదారుడు తో తహసీల్దార్ మాట్లాడారు. ఉదయం నుంచి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇస్తున్నామని వాహనదారుడు యర్రాపాటి సత్యనారాయణ తహసీల్దార్ వివరించారు.

ధర్మాజీగూడెం-రంగాపురం మార్గంలో రాకపోకలు నిలిపివేత

విశాలాంధ్ర-లింగపాలెం: మల్ల సముద్రం చెరువు అలుగుపడటంతో ఎర్ర వారి గూడెం సమీపంలో ఉన్న వంతెన కోతకు గురైంది. ఈ వంతెన ప్రమాదంగా ఉండటంతో ధర్మాజీగూడెం నుంచి రంగాపురం వెళ్లే మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. రహదారుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్, ఏఈ సుందరం సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ మార్గంలో రాకపోకలు జరుగకుండా చెట్లను అడ్డంగా వేశారు. మల్ల సముద్రం చెరువు అలుగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

జనసేన ఆధ్వర్యంలో రక్తదానాలు

విశాలాంధ్ర-భీమడోలు: ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు ఆదేశాలు మేరకు ఉంగుటూరు నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన శ్రేణులు ఆదివారం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసారు. గణపవరం, మొయ్యేరు, వల్లూరు, బువ్వనపల్లి, పూళ్ల, భీమడోలు గ్రామాలలో జనసేన శ్రేణులు రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేసి నియోజకవర్గ వ్యాప్తంగా 400మంది జనసేన కార్యకర్తలు, మెగా అభిమానులు తమ రక్తాన్ని దానం చేసారు జనసేన భీమడోలు మండల అధ్యక్షులు ప్రత్తి మదన్, టీడీపీ, బీజేపీ అధ్యక్షులు కొండబాబు, ప్రవీణ్ పటేల్, పుల్లయ్యనాయుడు, జనసేన వీరమహిళలు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-ఉండి:రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్య తరగతి ప్రజానీకం జీవనం కదు దుర్భరంగా మారుతుందని తక్షణమే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత పిలుపులో భాగంగా ఆదివారం ఉండిలో అధిక ధరలకు వ్యతిరేకంగా, రేషన్ కార్డుల మంజూరు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించి ఉండి సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అన్ని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి గద్దె నెక్కి పదేళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ ధరలు నియంత్రించక పోవడం మోదీ అవకాశ వాద రాజకీయాలకు అద్దం పడుతుందన్నారు.

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించవలసివుండగా కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను ఈ పదేళ్లలో పూర్తిగా నీరు కార్చారన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని,14 రకాల నిత్యావసరాలు పంపిణీ చేయాలని భీమారావు డిమాండ్ చేశారు. ధర్నాకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్,కోన గొల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఉండి మండల కార్యదర్శి తమరాని శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొడవర్తి రమేష్, దొమ్మేటి నాగ రాజు,,వీరనపల్లి పెద్దిలు, ఒంటెద్దు వెంకన్నఆధ్వర్యం వహించారు.

వరద నుంచి తేరుకున్న నూజివీడు

విశాలాంధ్ర -నూజివీడు:గత మూడు దశాబ్దాలుగా కానీ వినని రీతిలో కురిసిన భారీ వర్షానికి చెరువులకు గండ్లు పడడంతో శనివారం నాడు వరద నీటితో అతలాకుతలమైన నూజివీడు ఆదివారం వరద తాకిడి నుంచి బయటపడింది. నూజివీడు పట్టణంలోని పెద్ద చెరువు పై నుండి వరద తాకిడి ఎక్కువ అవడంతో చెరువు కట్ట బలహీనంగా ఉన్న నాలుగు చోట్ల కోతకు గండ్లు పడ్డాయి. దీనితో శనివారం పట్టణంలోని కొప్పు వెలమపేట, ఎంప్లాయిస్ కాలనీ ప్రాంతాలు వరద నీటిలో నీట మునిగాయి. అయితే ఆదివారం నాటికి వరద ప్రవాహం తగ్గడంతో ఆయా ప్రాంతాలు గాలిపోసుకున్నాయి. పెద్ద చెరువు గండిపడడంతో ఆయకట్టుగా ఉన్న వరి మాగాణిలు మునిగిపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. అలాగే నూజివీడు శివారులో ఉన్న సాయిబాబా గుడి వద్ద నూజివీడు నుంచి ముసునూరు వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అయింది. నూజివీడు బైపాస్ రోడ్ లో వరద ఉధృతికి ఓ లారీ పడిపోయింది.

తుక్కులూరు నుంచి కాట్రేనిపాడు వెళ్లే రహదారులో రామిలేరుపై ఓ కారు చిక్కుకోవడంతో అక్కడ ప్రజానీకం కార్లో ఉన్న ముగ్గురు వ్యక్తులను రక్షించారు.

'పొలం పిలుస్తోంది' విజయవంతం చేయాలి

మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర - పాలకొల్లు: ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగులు యాజమాన్యం పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం అందించేలా పొలం పిలుస్తోంది కార్యక్రమాలలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఈనెల 3వ తేదీ మంగళవారం నుండి ప్రారంభమయ్యే పొలం పిలుస్తోంది కార్యక్రమ వివరాలను వ్యవసాయ అధికారులు మంత్రిని కలిసి వివరించారు. కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడారు. రైతులకు ఉన్న సందేహాలు నివృత్తి అయ్యాలా సలహాలు సూచనలు అందించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, ఏడిఏ ఏ.పార్వతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె.రాజశేఖర్, సత్యనారాయణ,దేవి, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ విద్యార్థులకు దుస్తులు వితరణ

విశాలాంధ్ర-నూజివీడుటౌన్ : రెండు రోజుల కుంభవృష్టి కారణంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ లోకి నీరు చేరడంతో విద్యార్థుల బట్టలు పూర్తిగా తడిసిపోయాయి. విషయం తెలుసుకున్న నూజివీడు ట్రిపుల్ ఐటీ హెల్పింగ్ హాండ్స్ ఆదివారం ట్రిపుల్ ఐటీ విద్యార్థుల, అధ్యాపకుల వద్ద నుండి వస్త్రాలను,రూ. 15వేల నగదు సేకరించారు. వాటిని మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా హాస్టల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ ఏ బ్రహ్మ స్వాములు, సభ్యులు జే మధు,డాక్టర్ ఎస్.కే.సలీం బాబు,కే.రఘు కుమార్,డి శ్రీనివాస్,పి శ్రీనివాస్,డాక్టర్ కే గౌతమి, వాలంటీర్లు మానస, మధుకర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదల వరం

విశాలాంధ్ర-నరసాపురం: ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిట వరమని మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవనాయుడు,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్నా,పొత్తూరి రామరాజు, మేకల సతీష్ , డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావులు అన్నారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని ఆదివారం నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,బొమ్మిడి సునీల్ ఆధ్వర్యంలో భీమవరం హాస్పటల్ కు చెందిన కార్డియాలజిస్ట్ మద్దాల రాజనాగ మహేష్, నరసాపురం పావని స్కానింగ్ సెంటర్ అండ్ లాబ్స్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాలను సుబ్బారాయుడు, మాధవనాయుడు, రామరాజు, చిన్నా, సతీష్, చినమిల్లి సత్యనారాయణరావులు ప్రారంభించారు. శిబిరంలో 1000 మందికి గుండె సంబంధిత వ్యాధులతో బిపి,షుగర్, ఈసిజి తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బొమ్మిడి సునీల్,డాక్టర్ మాధంశెట్టి కోటేశ్వరరావు,సంకు భాస్కర్,జక్కం బాబ్జీ, వలవల నాని,వాతాడి కనకరాజు,బందేల రవీంద్ర, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను వాడకంపై అవగాహన

విశాలాంధ్ర- ఉంగుటూరు : మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడాలని, ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు వాడకూడదని కళా జాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివారం ఉంగుటూరు గ్రామంలో తూర్పు కాపు రామాలయం వద్ద, వంతెన వద్ద రామాలయం వద్ద మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు గురించి తాడేపల్లిగూడెం యడవల్లి కళాజాత బృందం పాటల ద్వారా, నాటికల ద్వారా, కళా జాతర కార్యము ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రమేష్ కళ జాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

నేడు పాఠశాలలకు సెలవు

ఆదేశాలు బేఖాతర్ చేస్తే గుర్తింపు రద్దు

విశాలాంధ్ర - సీతానగరం: నేడు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు సెలవు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి సోమవారం అధిక వర్ష పాతం నమోదు అయ్యే హెచ్చరికల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు సెలవు దినంగా ప్రకటించారు. ఆదేశాల బేఖాతర్ చేస్తూ ఏ ప్రైవేట్ పాఠశాలలు పనిచేసినా తదుపరి చర్యలు నిమిత్తం జిల్లా కలెక్టర్ వారి దృష్టి లోనికి తీసుకు వెళ్లి సదరు పాఠశాల గుర్తింపు రద్దుకు సిఫార్స్ చేయబడుతుందని అన్నారు. నేడు సెలవు రోజు గురించి పిర్యాదులు కానీ, పత్రికలలో వార్తలు కానీ వస్తే సదరు పాఠశాలపై సంభందిత యాజమాన్యం పై శాఖాపరమైన చర్యలు తో పాటు చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని జిల్లా విద్యాధికారి తెలిపారు.

క్లోరినేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: సీజనల్ వ్యాధులను అరికట్ట టానికి తగు చర్యలు తీసుకుని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్ర మాలకు క్లోరినేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని దేవరపల్లి ఎం పీపీ కేవీకే దుర్గారావు కోరారు . దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారనాడు అధికారులతో ఎంపీపీ కేవీకే దుర్గారావు అత్యవసర సమీక్ష నిర్వహించారు . ఈ సంద ర్భంగా దుర్గారావు మాట్లాడుతూ అధిక వర్షాల వలన మండలంలో అనేక గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో మంచినీటి ట్యాం కులు క్లోరినైజేషన్ గ్రామాల్లో డ్రైనులు పూడికతీత అంటే కార్యక్రమాలు వెం టనే చేపట్టాలని అన్నారు ముఖ్యంగా ప్రజలు కాశి చల్లార్చిన నీటిని వాడు కోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శి గ్రామాలలో అన్ని ప్రాంతాలలో పర్యటించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో ప్రభాకరరావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

సీపీఎస్‌ను రద్దు చేయాలి

ఎమ్మెల్యేకు సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి

విశాలాంధ్ర - తాళ్లపూడి : రాష్ట్ర సంఘ పిలుపు మేరకు ఏపిసిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్రం లోని అన్ని నియోజక వర్గాల శాసన సభ్యులకు వినతి పత్రాలు అందించే కార్యక్రమం చేపట్టారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ, పాత పెన్షన్ అమలు రోడ్ మాప్ రూపొందించాలని, జరగబోయే శాసన సభ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తి మూడు లక్షల కుపై బడిన ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతూ వినతి పత్రా న్ని తూర్పు గోదావరి జిల్లా సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు జోడాల వెంకట్, కొంతమంది ఉద్యోగుల ప్రతినిధులు కొవ్వూరు శాసన సభ్యు లు ముప్పిడి వెంకటేశ్వరరావుకు అందించారు. పలువురు ఉద్యోగులు విశ్వేశ్వరరావు, ప్రసన్న కుమార్, ప్రకాష్, రామకృష్ణ బాబురావు తదితరులు ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అంద చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పట్లోనే ఫామిలీ పెన్షన్, గ్రాట్యుటీ జీవో లను ఇచ్చి ఉద్యోగులకు మేలు చేసారని అన్నారు. అలాగే ప్రస్తుతం ఉద్యోగులను బాధిస్తున్న సి.పి.ఎస్, జి.పి.ఎస్, యూ.పి.ఎస్ విధానాల్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

నగరాభివృద్ధే ధ్యేయం

37, 36, 39 డివిజన్లలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పర్యటన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. స్థానిక 37, 36, 39 డివిజన్లలో ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జ్‌లు ఉర్లంకల లోకేష్, తంగెళ్ళ బాజీ, యాళ్ల ప్రదీప్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా తదితరులతో కలిసి ఆయా డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఒక పక్క వర్షం కురుస్తున్నా ప్రజల ఇబ్బందులను దూరం చేయాలన్న సంకల్పంతో ఆయా డివిజన్లలోని లలితానగర్, ఆదెమ్మ దిబ్బ, కృష్ణానగర్, లింగంపేట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మా ణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరా భివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నగర అభివృద్ధి పై దృష్టి పెట్టామన్నారు.

గత ప్రభుత్వంలో ఒక ప్రజా ప్రతినిధి చేపట్టిన అనాలోచిత పనులు కార ణంగా ప్రస్తుతం నగర ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని, ఆ పనులన్నిటినీ సరి చేస్తున్నామ న్నారు. కాగా ఆయా ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, తప్పని సరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. ప్రజలకు కావాల్సిన అన్ని అభివృద్ధి పనులు చేపట్టేం దుకు, సమస్యలు దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ ఏపీటీఎఫ్ నిరసన

విశాలాంధ్ర- కొవ్వూరు: సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ విధానాలు ఏవీ వద్దంటూ కేవలం పాత పెన్షన్ మాత్రమే కావాలంటూ పాత తాలూకా కేంద్రం కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏపీటీఎఫ్ సంఘం నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు ఆ శాఖ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ప్రత్తి సువర్ణరాజులు తెలిపారు. ఈ నిరసన ప్రదర్శన లో తాళ్లపూడి, నిడదవోలు,దేవరపల్లి, గోపాలపురం, కొవ్వూరు మండలాల నుండి ఏపీటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీపీఎస్, జిపిఎస్, యూపిఎస్ విధానాలు ఏ విధంగానూ ఉద్యోగుల కు, ఉపాధ్యాయులకు ఆమోద యోగ్యం కావని జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని ప్రధాన కార్యదర్శి పి సువర్ణరాజు తెలిపారు. పాల్గొన్న ఉపాధ్యాయులు పాత పెన్షన్ అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ప్రధాన కార్యదర్శి వై శంకరం, కృష్ణ, థామస్, కారింకి శ్రీనివాస రావు, వంకటేశ్వరరావు, జిల్లా సెక్రటరీ అనిత తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - జగ్గంపేట: మండల కేంద్రమైన జగ్గంపేటలో శ్రీ వినాయక రావులమ్మ భవన నిర్మాణ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నిక అయింది. స్థానిక చెరువు గట్టుపై సంక్షేమ సంఘం లో జరిగిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా బోరా సత్తిబాబు, అధ్యక్షుడి గా కొల్లి సత్తిబాబు, ఉపాధ్యక్షుడుగా కింగం సురేష్ (బుజ్జి) , సెక్రటరీగా కెంగం దుర్గ ప్రసాద్, ట్రెజరీ గా కంది పెద్దకాపు లను నూతన కమిటీ ను నియమిస్తూ తీర్మానం చేశారు. తదుపరి స్థానిక టీడీపీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోరా సత్తిబాబు మాట్లాడుతూ శ్రీ వినాయక రావులమ్మ తాపీ వర్కర్స్ సంక్షేమ సంఘంలో 500 మంది సభ్యులు ఉన్నారన్నారు. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి సంఘ సమస్యలు చర్చించుకుంటామన్నారు. గతంలోనే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంఘ భవనం నిర్మించుకునేందుకు స్థలం ఇచ్చారని, అక్కడ భవనం నిర్మాణానికి నిధులు ఇప్పించాలని ఆయనను కోరినట్లు తెలిపారు. సంఘంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా కల్పించి, ఇల్లు లేని వారికీ ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వ సహకారాలు అందించాలని కోరామన్నారు. ఈ కమిటీని టీడీపీ నాయకులు ఎస్‌వీఎస్ అప్పలరాజు, భద్రం అభినందించారు.

శిథిల భవనాలు గుర్తించి, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

- విద్యార్థులను సురక్షిత భవనాలలోకి తరలించండి
- ఈ పంట నమోదుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : శిథిలావస్థకు, నివాస యోగ్యంగా లేని సంక్షేమ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులను సురక్షిత భవనంలోకి తక్షణమే తరలించాలని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని కోరు కొండ మండలంలోని కాపవరం గ్రామాల్లో జేసీ చిన్న రాముడు ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. దీనిలో భాగంగా కాపవరం ఎస్సి బాలికల వసతి గృహం స్లాబ్ శిథిలావస్థకు చేరి ఉండడాన్ని క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి అటువంటి భవనాలు గుర్తించి, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని సూచించారు. అలాగే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు 26 మంది బాలికలను సురక్షిత భవనంలోకి తరలించినట్లు అధికారులు వివరించారు. ఖరీఫ్ సీజన్లో సాగు వివరాలు ఈ పంట నమోదుకు సెప్టెంబరు 15 వరకూ మాత్రమే సమయం ఉందన్నారు. ఈలోగా కోరుకొండ గ్రామంలో రెవెన్యూ ఖాతాగా ఉన్న 707 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సాగు భూమి ని రైతుల వివరాల జాబితా మేరకు "ఈ పంట" గా నమోదుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వెస్టు గొనగూడెం వద్ద రహదారి మార్గంలో భారీ వర్షాల కారణంగా ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వర్షపు నీరు సక్రమంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ అధికా రులకి సూచనలు అందించారు.జాయింట్ కలెక్టర్ వెంటా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, తహశీల్దార్ వి.సుస్వాగతం, వ్యవసాయ శాఖ ఏడి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని చినకొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఎస్‌సి పేటలో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఎన్ రాజు ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ వర్షాకాలం మన ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అలాగే మంచి నీటిని కాచి చల్లార్చి నీరు మాత్రమే తాగాలని అని అన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినరాదని వేడిగా ఉన్న వాటినే తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జోరు వర్షంలోనూ పెన్షన్‌ల పంపిణీ

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఓ ప్రక్క వర్షం జోరున కురుస్తున్నా తాళ్లపూడి మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కూడా అంత జోరుగానే సాగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ దఫా ఒక రోజు ముందుగానే చేపట్టిన పింఛన్ల పంపిణీ 95 శాతం జరిగినట్లు తాళ్లపూడి ఎంపీడీఓ టి.బి.వి. రమణ వెల్లడించారు. మిగిలిన వారికి కూడా పంపిణీ కొనసాగుతుందని అన్నారు. వర్షాని లెక్కచేయకుండ ఉదయం 5 గంటల కల్లా సచివాలయ సిబ్బంది వారి కేటాయించిన ప్రదేశాల్లో పింఛన్ల పంపిణీ చేశారు. తాళ్లపూడి మండల ప్రత్యేకాధికారి, డి.పి.ఓ డి.రాంబాబు పర్యవేక్షణలో ఎంపీడీఓతో పాటు, రెవిన్యూ సిబ్బంది, మండల ఏఎస్ఓ జోడాల వెంకట్, ఆయా గ్రామాల కార్యదర్శులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. మండలం మొత్తం మీద 7897 కాగా 7518 పింఛన్లను పంపిణీ చేశామని ఎంపీడీఓ తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వ్యాపించే సీజనల్ వ్యా ధులు ప్రబలకుండా రాజానగరం మండలం లోని వివిధ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని నరేంద్రపురం గ్రామంలో దోసకాయల పల్లి గ్రామానికి చెం దిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆధ్వర్యంలో నరేంద్రపురం గ్రామం లో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు.స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.అలాగే మండల కేంద్రమైన రాజానగరంలోని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ టి.ఉదయ ఏంజెల్ ఆధ్వర్యంలో కానవరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైద్యులు మాట్లాడుతూ ఫీవర్ డయేరియా సర్వేలెన్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుం డా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కాచిన నీరు తాగమని పరిసరాలలో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. నరేంద్రపురం గ్రామం శిబిరంలో టీడీపీ నాయకులు చిట్టిప్రోళ్ల పద్దరాజు, పందు బ్రదర్స్,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'పొలంబడి పిలుస్తుంది'

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు కపిలేశ్వరపురం మండలంలో రైతు సేవా కేంద్రాలు వద్ద వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి ప్రతీ మంగళవారం, బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలో ఉదయం, మధ్యాహ్నం 2 గ్రామాలలో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వి.యన్ రమేష్ కుమార్ తెలియ చేశారు. దీనిలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, రైతులకు నూతన ఆధునిక సాంకేతిక సాగు పద్ధతులు గురించి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వివరించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామము ప్రజాప్రతినిధులు ,నాయకులు, రైతులు పాల్గొనవలసిందిగా వ్యవసాయ శాఖ తరపున కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు

విశాలాంధ్ర - దేవరపల్లి : గ్రామాలు సర్వోముకాభివృద్ధికి రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయుస్తుందని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణరాజు దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ బంధపురం సర్పంచ్ కాట్రగడ్డ గాంధీ పేర్కొన్నారు దేవరపల్లి మండలం బందపురంలో ఆదివారం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైసిపి ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేసిందని ఆయన అన్నారు గ్రామాలలో మౌలిక సదుపాయాల కోసం కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సంయుక్త కృషితో రాష్ట్రం మరి అంత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు . అభివృద్ధి సంక్షేమానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధిక ప్రాధాన్య తీస్తుందని ఆయన తెలిపారు దేవపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ మాట్లాడుతూ రాబోవు ఐదు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమం వేగవంతంగా అమలు జరుగుతాయి అన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవం కేంద్ర ప్రభుత్వం సహకారం వలన రాష్ట్రం మరి అంత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు . ఈ సందర్భంగా బందపురంలో కమ్యూనిటీ హాలును ప్రారంభోత్సవం చేశారు అంతకుముందు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజును మండల దేశం అధ్యక్షుడు ఆంద్రూ అనిల్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంధపురం గ్రామ సర్పంచ్ కాట్రగడ్డ పరమేశ్వరావు దేవపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కోయిలమూడి చినబాబు సుంకర దుర్గారావు బిజెపి నాయకుడు కాట్రగడ్డ రవీంద్ర స్థానిక నేతలు బాబి సుబ్బారావు తెలుగుదేశం జనసేన బిజెపి నేతలు, కార్యకర్తలు ఎంపీటీసీ కాశీ విశ్వనాథం గ్రామ కార్యదర్శి షరీఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మెగా బూట్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. యువతకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవడంలో చైతన్యవంతులు కావాలని ఆదిత్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఎం.బి. శ్రీనివాస్ సూచించారు. ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇం జనీరింగ్ అండ్ టెక్నాలజీ , హైదరాబాదుకు చెందిన ఆర్టెక్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల మెగా బూట్ క్యాంపునకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. పాఠ్యాంశ అంశాల్లోనూ, శిక్షణలోను నేర్చుకున్న అంశాలు ఉన్నత ఉద్యోగ సాధనకు ఉపయోగపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది బీటెక్ విద్యార్థినీ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన కోసమే బస్సు ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - కొవ్వూరు : గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించేందుకు నాసా శ్రీహరి కోట వారు ఏర్పాటు చేసిన బస్సు ఎగ్జిబి షన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని పంగిడి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామారావు తెలిపారు. శుక్రవారం కొవ్వూరు మండ లం పంగిడి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నాసా శ్రీహరికోట వారి ఆధ్వర్యంలో బస్సు ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. నాసా బృందం సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన తరగతులను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ రామారావు మాట్లాడుతూ పంగిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించాలని సదుద్దేశంతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని నాసా శ్రీహరికోట వారికి విజ్ఞాపన పత్రాలను పంపించడం జరిగిందని వారు శుక్రవారం బస్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు ఈ ఎగ్జిబిషన్ ద్వారా చిన్నారులు సైన్స్ పట్ల ఎంతో విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లో ద్వారా విద్యార్థిని విద్యార్థులు దేశం మెచ్చే శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో పంగిడి గ్రామ జిల్లా పరిషత్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కారింకి వెంకటలక్ష్మి వైస్ చైర్మన్ పెరుగు సాంబశివరావు , నాసా సైన్స్ ఎగ్జిబిషన్ బృందం పంగిడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవతా సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - తాళ్లపూడి : పుట్టుకతోనే హార్మోన్ల అసమతుల్యత తో బాధపడుతున్న పెద్దేవం గ్రామ నివాసి యండపల్లి చంద్రశేఖర శ్రీనివాసుకు వైద్య ఖర్చులకు తాళ్ల పూడి మానవత సేవా సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ ఆధ్వర్యంలో రూ. 6000 ఆర్థిక సాయం అందచేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే సంస్థ ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ సెక్రెటరీ రాజశేఖర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడ వడమే మానవత ధ్యేయమని, ప్రస్తుత సమయం సంస్థకు సభ్యత్వాల నమోదు సమయమని మానవతా వాదులందరూ స్పందించి రూ.600 సభ్యత్వం చెల్లించి సంస్థ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పన వీర హనుమంతరావు, కొప్పాక వెంకటేశ్వరరావు, గె డ్డం సాయిబాబా, వల్లభని వీర్రాజు, టి.ఎం.బి.గుప్తా, గంధం మునేశ్వరరావు, యండపల్లి సూర్యనారాయణ, యండపల్లి రాధాకృష్ణ, అనీల్ పాల్గొన్నారు.

కాకినాడలో 'జేకే పేపర్స్' జాబర్స్ మీట్

విశాలాంధ్ర - కాకినాడ : భారతదేశంలో అగ్రగామి కాగితం కంపెనీ, ఫొటో కాపియర్ మార్కెట్లో నెంబర్ వన్ గా ఉన్న 'జేకే పేపర్స్' లిమిటెడ్ కాకినాడలో జాబర్స్ మీట్ నిర్వహించింది. ఈ జాబర్స్ మీట్ జేకే కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా జరిగింది. జేకే కనెక్ట్ కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఉన్న టైర్ 2, 3 నగరాలలో నిర్వహించబడుతుంది. ముఖ్యమైన భాగస్వాములతో జాబర్లు, స్టేషనర్లు, రిటైలర్లు వంటి ప్రధాన భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జేకే దేశవ్యాప్త వ్యాప్తిని మరింత బలపరుస్తుంది. కాకినాడ ఔత్సాహిక పారిశ్రామిక వేదికగా పేరుగాంచిన ఒక పోర్ట్ నగరం. 150 పైగా దుకాణాలను కలిగి ఉంది. వీటిలో 100 జాబర్లు, 50 స్టేషనర్లు లేదా రిసెల్లర్లు కలరు. ఈ జాబర్లు మార్కెట్లో కీలక పాత్ర పోషిస్తూ కాగిత వినియోగాన్ని ప్రోత్సహిస్తారు. జేకే కార్యక్రమంలో దాదాపు 40 శాతం హాజరయ్యారు. ఇది సమాజంలో జేకే పేపర్స్ బలమైన భాగస్వామ్యాలను నిర్మించిందనడానికి ప్రతిబింబిస్తుంది. కంపెనీ తన భాగస్వామ్యాలను నిర్వహించేందుకు, మెరుగుపరచడంలో చూపించిన నిబద్ధతను మరింత ప్రదర్శిస్తుంది, తద్వారా భారతదేశ కాగితం మార్కెట్‌లో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది.

యూనియన్ బ్యాంకుతో టయోటా కిర్లోస్కర్ మోటార్స్ భాగస్వామ్యం

విశాలాంధ్ర - భీమవరం : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం, టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటార్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నామన్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా వాహన ఫైనాన్సింగ్ అవకాశాలను పెంపొందించడం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకున్నామని, ఈ భాగస్వామ్యం ద్వారా టయోటా వాహనాన్ని గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఎక్కువ కస్టమర్లకు చేరువ చేయడం తమ లక్ష్యం" అని అన్నారు.

వినాయక చవితి వేడుకల్లో నిబంధనల పాటించడం తప్పనిసరి : ఎస్సై

విశాలాంధ్ర - గండేపల్లి : రాబోయే వినాయక చవితి పురస్కరించుకుని వినాయకుని విగ్రహం పెట్టేటప్పుడు యువత తగు జాగ్రత్తలు తీసుకోవాలని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు సూచించారు. గండేపల్లి దుర్గమ్మ గుడి సెంటర్లో గండేపల్లి (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) ఎస్సై శివ నాగబాబు వచ్చి రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయకుని విగ్రహం పెట్టేటప్పుడు ఖచ్చితంగా పోలీసు వారు పర్మిషను అలాగే పంచాయతీ వారి పర్మిషన్ అలాగే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, ఐదు అడుగుల దాటిన వినాయకుని విగ్రహం పెట్టేటప్పుడు కొన్ని ప్రత్యేకమైన అనుమతులు తీసుకోవాలని , దానికి కచ్చితంగా డిపార్ట్మెంట్ వారి నార్మ్స్ పాటించాలని, అలాగే యువత రుణయాప్లు ఓపెన్ చేసి దాంట్లో ఇరుక్కుని నష్టపోకుండా ఉండాలని వాట్సప్ లో వచ్చిన అన్ని లింకులను ఓపెన్ చేయరాదని, అలాగే ఆర్థికంగా నష్టపోయే ఆన్లైన్లో ఆటలను ఆడకూడదని యువతకు దిశా నిర్దేశం చేశారు ఎవరికీ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే స్టేషన్ కి కానీ నాకు కానీ కాల్ చేస్తే మీకు అందుబాటులో ఉంటామని ఎస్సై తెలియజేశా రు.

వ్యాన్ ఢీకొని ఒకరు మృతి, మరొకరికి గాయాలు

విశాలాంధ్ర - జగ్గంపేట: మండలంలోని రామవరం వద్ద 16 వ నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం బైక్ పై వెళుతున్న వారిని వ్యాన్ ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం యర్రవరం వైపుకు బైక్ పై వెళుతున్న ఇద్దరిని రామవరం వద్ద వెనుక నుండి వ్యాన్ ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న అనపర్తి కి చెందిన కొనాల మణికంఠ రెడ్డి (25) మృతి చెందగా, అదే మండలానికి చెందిన నల్లమిల్లి శివారెడ్డి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని హైవే అంబులెన్స్ లో చికిత్స కై జగ్గంపేట ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు జగ్గంపేట ఏ ఎస్ఐ నూకరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యుద్ధాలను వ్యతిరేకిద్దాం... ప్రపంచ శాంతికి నిలబడదాం : సీఐటీయూ నిరసన

విశాలాంధ్ర - పెద్దాపురం: అమెరికా నాటో దేశాలు ఉసిగొలిపే యుద్ధాలను వ్యతిరేకించి ప్రపంచ శాంతికి కార్మికవర్గం నిలబడాలని సీఐటియు పెద్దాపురం మండల కమిటి పిలుపునిచ్చింది. ఆదివారం స్థానిక మెయిన్ రోడ్డు వినాయక గుడి సెంటర్లో యుద్ధం వ్యతిరేకించాలని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు మండల కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా యుద్దాలను ఉసిగొలిపే పనిలో అమెరికా నాటో కూటములున్నాయన్నారు. దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఒక దేశాన్ని మరొక దేశం మీద రెచ్చగొట్టే పని అమెరికా సామ్రాజ్యవాదం పని చేస్తుందన్నారు. యుద్ధం ఎక్కడా జరిగినా నష్టపోయేది కార్మికవర్గమేనన్నారు. ఇజ్రాయేల్ పాలస్తీనా మీద యుద్ధం చేసి దాదాపు 40 వేల మంది చిన్నపిల్లలు, మహిళలు చనిపోవడానికి కారణమైందన్నారు. యుద్ధం వద్దు ప్రపంచ శాంతి కావాలి అని కార్మిక వర్గం నినాదించాలని క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడిగట్ల సత్తిబాబు, వడ్డి సత్యన్నారాయణ, చింతల సత్యన్నారాయణ, సావిత్రి, ఆదిరెడ్డి శ్రీను, అప్పారావు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 2వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమం అనంతరం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" నిర్వహించనున్నట్టు కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు తమ సమస్యల అర్జీలను అందజేయవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే నగర ప్రజలు వారి ప్రాంతాల్లో సమస్యలు విన్నవించుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 18004255990 ను కూడా వినియోగించుకోవచ్చని కమిషనర్ భావన సూచించారు.

ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - అనపర్తి : మండలంలో నెల రోజులుగా శ్రీ మూలారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, జిఎస్ఎల్ మెడికల్ కళాశాల, ఆస్పత్రి సౌజన్యంతో ఇంటింటికి వెళ్లి సుమారు 70 వేల మందికి పైగా దంత వైద్య పరీక్షలు నిర్వహించగా 13 వేల మందికి దంత వైద్యం అవసరంగా నిర్ధారించారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్లో మూలారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, ఆస్పత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా దంత వైద్య శిబిరం ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, జిఎస్ఎల్ ఆసుపత్రి మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా ప్రతి ఒక్కరికి ఓరల్ హెల్త్ అందించాలని ఉద్దేశంతో జిఎస్ఎల్ చైర్మన్ గన్ని భాస్కర రావు ఆధ్వర్యంలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఒక పైలెట్ ప్రాజెక్టుగా మండలంలో కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. వైద్యం అవసరమైన వారందరికీ సుమారు 70 మంది దంత వైద్య నిపుణులతో 13 వేల మందికి జిఎస్ఎల్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందించనున్నట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. అవసరమైన వారికి దాదాపు 15 వేల నుండి 25 వేల విలువగల పళ్ళ సెట్లు ఉచితంగా వేయడం జరుగుతుందని 3 వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కర్రి వెంకట రామారెడ్డి,సత్తి దేవదాన రెడ్డి,సత్తి సత్యనారాయణ రెడ్డి, చిన్నారెడ్డి,తేనెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఓరియంటేషన్ తరగతులు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య ఫోరెన్సిక్ సైన్స్ విభాగం 2024-25 విద్యా సంవత్సరానికి కొత్త బ్యాచ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోరెన్సిక్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ ఓరియంటేషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ చవాన్ కళాశాల వివిధ అంశాలపై విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల గురించి పరిచయం చేస్తూ ఫోరెన్సిక్ విభాగంలోని మౌలిక సదుపాయాలు, సిబ్బంది, విద్యార్థుల నియామకాలు, సర్టిఫికేషన్ కార్యక్రమాలు, విద్యా సందర్శనలు, విద్యా కార్యకలాపాలు ముఖ్యమైన అవకాశాలను వివరించారు. చివరగా, వైస్ ప్రిన్సిపాల్ పి.వి.నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.

వరద బాధితులకు ఆహార పదార్థాల పంపిణీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: విజయవాడలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరదలతో ఇళ్ళు కోల్పోయిన బాధితుల సహాయార్థం ఉండ్రాజవరం బౌద్ధ ధమ్మ పీఠం-మైత్రేయ బుద్ధ విహార్ నుండి పీఠాధిపతి బంతిజీ అనాలియో ఆహార పదార్థాలు పంపించారు. ఈ సందర్భంగా అనాలియో మాట్లాడుతూ సుమారు 2000 మందికి మంచినీరు బాటిల్స్, పులిహోర పొట్లాలు, పాలు, తో కూడిన వాహనాన్ని ఆదివారం ఆయన జెండా ఊపి, ప్రారంభించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు వాటిని అందించనున్నట్లు తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయాలనుకున్న వారు బౌద్ధ ధమ్మ పీఠం, ఉండ్రాజవరం సెల్ 9392980666 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిన శ్రీనివాసరావు, బూరుగుపల్లి కళారావు, గంటా వెంకట్రావు, నందిన రమేష్, కోటిపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం ... పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్

ఫ్యామిలీ ఆధ్వర్యంలో చిన్నా రులకు బంకమట్టి వినాయకుల తయారీపై వర్క్ షాప్‌ను శ్యాం ప్రారంభించారు. బంక మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని దీనిపై వివిధ ప్రాంతాలలో శిక్షణ ఇచ్చి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ నారాయణమూర్తి చిన్నారులకు మట్టి వినాయ కుడిని సులభంగా ఎలా తయారు చేయవచ్చో శిక్షణను ఇచ్చారు.

పెరాలసిస్ బాధితుడికి మాజీఎమ్మెల్యే దంపతుల పరామర్శ

విశాలాంధ్ర - పెదపూడి : గొల్లల మామి డాడకు చెందిన కర్రి వెంకటరెడ్డి ఇటీవల పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఆయనను పరా మర్శించారు. ఎంపీటీసీ కర్రి వీర్రెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి తాతా రెడ్డి, పంచాయతీ మెంబర్ వెంకటరెడ్డి, వైసీపీ నేతలు ఉన్నారు.

సచివాలయ కార్యదర్శి నరసింహారావుకు సన్మానం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా హృుద్యోగ నిర్వహణలో చేసిన మంచిపనులే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మండపేట నియోజకవర్గ సర్పంచుల సమైఖ్య అధ్యక్షుడు, కేదార్లంక గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి అన్నారు. కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామ సచివాలయ కార్యదర్శిగా పనిచేసి గ్రేడ్ 2అధికారిగా ప్రమోషన్ పై బదిలీ అయిన నరసింహారావుకు సచివాలయం కార్యాలయం వద్ద జరిగిన సత్కార సభలో సర్పంచ్ వీధి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు.సుమారు 10 యేండ్ల గా కేదార్లంక కార్యదర్శిగా ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ గ్రామస్తుల మన్ననలు పొందిన కార్యదర్శి నరసింహారావు బదిలీ నిరాశ కలిగించే అంశం అని వీది వెంకట రెడ్డి అన్నారు. పార్టీల రహితంగా కేదార్లంక , వీదివారిలంక గ్రామస్తులు, నాయకులు, గ్రామ పెద్దలు, పుష్పమాలలుతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సభలో ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వర రావు, వైస్ ప్రసిడెంట్ యర్రంశెట్టి సత్తి బాబు, మాజీ సర్పంచ్ రంకిరెడ్డి సత్య వతి వెంకటేశ్వరావు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి గణేష్,వెన్నేటి సుబ్బారావు , మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి బ్రహ్మయ్య, మద్ది0శెట్టి దొరబాబు, ఇటుక బట్టీల సంఘం అధ్యక్షులు రంకిరెడ్డి వెంకటేశ్వరరావు, గ్రామ టీడీపి అధ్యక్షులు రవి భాస్కర రావు, జనసేన నాయకులు దనరాజు ,సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

×వీ+-20240901-ఔా0133 రక్తదాన శిబిరంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- కాట్రేనికోన : ఈ నెల రెండో తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆదివారం యూత్ నాయకులు త్సవటపల్లి నాగభూషణం అధ్యర్యంలో కాట్రేనికోన మండలంలో భారీ కారు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెయ్యేరు గ్రామంలో సోమవారం చేపట్టిన మెగా రక్తదాన కార్యక్రమం మీద జనసైనికులుఅవగాహన కల్పించారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న మరొకరు ప్రాణాన్ని కాపాడాలని వారు నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో త్సవటపల్లి మణికుమార్,నంద్యాల సురేంద్ర, కాయల చిన్న బసవామురళి,చిక్కాల నాగేంద్ర, సంగీతం రాము,పోలిశెట్టిరాజు తదితరులు పాల్గొన్నారు

మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో నల్లా ఇంద్రాణి మెమోరియల్ ట్రస్ట్, మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్స్ సంయుక్తంగా చేపట్టిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. రెండు రోజులపాటు జరిగిన ఈ శిబిరంలో వందలాది మంది పరీక్షలు చేయించుకుని వైద్య సహాయాన్ని పొందారు. ఈ సందర్భంగా పలువురు నల్లా శ్రీధర్ రెండేళ్లుగా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ విచ్చేసి వైద్య శిబిరం పట్ల అనందం వ్యక్తం చేశారు. కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదవాడికి వైద్యన్ని అందు బాటులోకి తెచ్చి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే తన ఆశయం అని అందులో భాగంగా ప్రతి యేటా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నల్లా శ్రీధర్ అన్నారు.

పల్లపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని అధికారు లను జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. దేవరపల్లి మండలం కురుకూరు త్యాజంపూడి మధ్య లోబర్ల వాగు గండిని ఆమె పరి శీలించారు . ఈ సంద ర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ అధిక వర్షాల వలన పల్లపు ప్రాం తాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వరద నీటి వలన ఏ విధమైన ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు బర్ల వాగు గండివలన ఏ విధమైన నష్టం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. గండిని యుద్ధ ప్రాతిపదికపై పోర్చాలని ఆమె ఆదేశిం చారు . పరి సర ప్రాంతాలు ఎత్తు ప్రాంతం ఉన్న వాటిని సమతుల్యంగా చేయా లని ఆమె అన్నారు . కలెక్టర్ ఆకస్మికంగా త్యాజంపూడి రావడంతో దేవరపల్లి తహశీల్దార్ రాజ్యలక్ష్మి ఎంపీడీవో ప్రభాకర్ రావులు త్యాజంపూడి చేరుకున్నారు సమస్యలు తల ఎత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఏఈ రాహుల్ ఆదేశం చారు. కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశితోష్ శ్రీవాస్తవ, దేవరపల్లి తహశీల్దార్ రాజ్య లక్ష్మి, ఎంపీడీవో ప్రభాకర్ రావు ఇరిగేషన్ అధికారులు ఉన్నారు .

ఎమ్మెల్యే సత్య ప్రభకు చేయూత స్వచ్ఛ సేవ సంస్థ వార్షికోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర- ప్రత్తిపాడు: కాకినాడ సూర్య కళామందిర్‌లో నిర్వహించే ఈనెల 14న చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ 7 వ వార్షికోత్సవానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరు పుల సత్యప్రభకు ఆహ్వాన పత్రిక చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం రవికుమార్ , ప్రత్తిపాడు నియోజకవర్గ చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ కోఆర్డినేటర్ ఎలిపే రాంజీ ప్రసాద్ లా చేతుల మీదుగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు వెంకట్రావు, బాషా తదితరులు పాల్గొన్నారు

నేడు పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జిల్లాలో సోమవారం సెప్టెంబర్ 2 వ తేదీన రద్దు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం దృశ్య కాకినాడ జిల్లాలో జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)కార్యక్రమం రద్దు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అట్టి ప్రకటనలో తెలిపారు.

సంక్షేమ వసతిగృహ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్

విశాలాంధ్ర - పెద్దాపురం: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల విద్యార్థులు అప్రమత్తంగా ఉండా లని పెద్దాపురం తహసీల్దార్ సీహెచ్. వెంకటలక్ష్మి అన్నారు. తుఫాన్ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం పట్టణంలో ఎస్సీ, బీసీ బాలుర, బాలికల వసతిగృహాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సీజనల్ వ్యాధుల నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని సేవించడంతో పాటు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వసతిగృహాధికారులు మరింత అప్రమత్తంగా ఉంటు విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని తహసీల్దార్ వెంకటలక్ష్మి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీటీ కాంతారావు, ఆయా సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

శెట్టిబలిజలకు మహర్దశ

మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర - తాళ్లరేవు : మండలంలోని తాళ్లరేవులో ఘనంగా శెట్టిబలిజల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సన్మానం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సన్మాన సభలో కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగితే నేటి కూటమి ప్రభుత్వ హయాంలో తిరిగి శెట్టిబలిజ సామాజిక వర్గానికి పూర్వ వైభవం వస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తాళ్లరేవు మండలంలో శెట్టి బలిజ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధు లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్ల మెంటు సభ్యులు గంటి హరీష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శెట్టిబలిజ సామాజి క వర్గ ప్రతినిధులతో పాటు మండలంలోని వివిధ తరగతుల ప్రజలు నాయకులను ఘనంగా సత్కరించారు. సంఘం డిమాండ్ మేరకు మండ లంలో శెట్టిబలిజ సామాజిక వర్గ భవనాన్ని నిర్మా ణం చేయటానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎంపీపీ రాయుడు సునీత, నాయ కులు టేకుమూడి అనంతలక్ష్మి లక్ష్మణరావు, కట్టా త్రిమూర్తులు, గంజా సూరిబాబు, పిల్లి సత్తిబాబు, వాడ్రేవు వీరబాబు, అత్తిలి బాబురావు మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పాతపెన్షన్ పునరుద్ధరణే ఏపీటీయూ లక్ష్యం

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుటకు ప్రయత్నిస్తున్న జిపిఎస్, యుపిఎస్ ప్రతిపాదనలను వెంటనే ఉప సంహరించుకొని కాంట్రిబ్యూషన్ లేనటువంటి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయా లని ఏపీటీయూ రాష్ట్ర అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.%ాఖా% రాష్ట్ర సంఘం పిలుపు కాకినాడ జిల్లా అధ్యక్షుడు మోర్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టో రేట్ వద్ద పాత పెన్షన్ అమలు చేయాలని ఆది వారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్‌పిఎస్ ను, రాష్ట్రంలో సిపిఎస్ ను ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యా యులకు పాత పెన్షన్ విధానం స్థానంలో అమలు చేయడం జరుగుతున్నది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు గత 20 సంవ త్సరాల నుండి అనేక ఉద్యమాలు,ధర్నాలు, ఆందోళ నలు చేస్తున్నారు. గత ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పి మడమతిప్పి దాని స్థానం లో దుర్మార్గమైన జిపిఎస్ గ్యారంటీ పెన్షన్ పథకం ను తీసుకువచ్చారు. ఉద్యోగ ఉపాధ్యాయ సం ఘాలు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానము అమ లు తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయాన్ని అంగీకారం కాదని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తున్న ఎన్ పి ఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పథకం యుపిఎస్ అమలుకు ప్రతిపాద నలు చేయడం సమంజసం కాదని తెలిపారు. .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయుల సామాజిక, ఆర్థిక భద్రతలను దృష్టిలో ఉంచుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . సామాజిక భద్రత ఆర్థిక భద్రత కలిగిన కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధా నాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వా లను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమంచి కాశీ విశ్వనాథ్, రాష్ట్ర జిల్లా నాయకులు సత్యనారాయణ, శీనే, శివ ప్రసాద్ , సుబ్బరాజు, సంపత్ కుమార్ రామకృష్ణ, రాజు , సత్యనారాయణ, శేఖర్ , కృష్ణంరాజు, పాల్గొన్నారు

నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా పరిస్థితిపై మంత్రి పార్థసారథిని ఆరా తీసిన సీఎం

విశాలాంధ్ర- నూజివీడు: ఏలూరు జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏలూరు జిల్లాలో ప్రస్తుత పరిస్థితి ని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యే కంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబం ధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని టెలిఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి మంత్రి పార్థ సారథి తెలియజేస్తూ భారీ వర్షాల కారణంగా ఏలూరు జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని మంత్రి చె ప్పారు. ఏలూరు జిల్లా యంత్రాంగం అధి కారు లను ముందుగానే అప్రమత్తం చేయడంతో భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం జరగ కుండా చూడగలిగామని ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రికి తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి రెవెన్యూ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికా రులతో సమీక్షిస్తున్నామని, కాజ్ వే వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నామ న్నారు. మండలంలోని లోత ట్టు ప్రాంతాల ప్రజల ను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. రాష్ట్ర విపత్తు నివారణ దళంను కూడా నూజివీడు ప్రాం తంలో సిద్ధం చేశామన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం, నాగిరెడ్డిగూడెం వద్ద తమ్మిలేరు నీటి మట్టం పెరుగు తున్న దృష్ట్యా ఆయా తీర ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేశా మని, ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందు గానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలిస్తున్నామన్నారు. వర్షాల కారణంగా విద్యుత్ ప్రమా దాలు జరగకుండా చర్యలు తీసుకు న్నామని చెప్పారు. జిల్లాలో పరిస్థితిని ఎప్పటి కప్పుడు తనకు తెలియజేయాలని ముఖ్యమంత్రి మంత్రి పార్థసారథి కి సూచించారు.

292 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఉత్తర్వులపై, కాకినాడ పట్టణంలో రహదారి భద్రత ప్రమాణాలు పాటించి, ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో, నిరంతరం ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేయుచున్న కాకినాడ పట్టణ ట్రాఫిక్ పోలీసు విభాగము. ఈ నెల అనగా ఆగస్టు నెల 2024 నందు కాకినాడ పట్టణ ట్రాఫిక్ విభాగం మొత్తం 292 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. కేసులు నమోదు చేసిన వారిని కాకినాడ, మాదవ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా, కోర్టు లో వాదోపవాదనలు అనంతరం, ముద్దాయిలు నేరం చేసినట్లు రుజువు కాగా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ వి.నరసింహారావు గారు వారికి జైలు శిక్ష మరియు జరిమానాలు విధించారు. 292 మందిలో 75 మందికి 2 రోజులు చొప్పున జైలు శిక్ష విధించారు. 176 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 ను గౌరవ కోర్టు జడ్జి జరిమానా విధించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్ విష్ణు, కాకినాడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ కాకినాడ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ అభినందించారు.

జాతీయ స్థాయిలో పతకం సాధించడమే ప్రథమ లక్ష్యం

విశాలాంధ్ర- వీర వాసరం: జాతీయ స్థాయిలో పతకం సాధించ డమే తన ముం దున్న ప్రథమ లక్ష్య మని ఇటీవల అంతర్ జిల్లా స్థాయి ఈత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కోరశిఖ మోక్షిత అభిలాష తెలిపింది. ఇటీవల అంతర్ జిల్లా ఈత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మోక్షిత ను ఆమె తండ్రి వీర్రాజు పదవ తరగతి 1986-87 బ్యాచ్ చెందిన పూర్వపు మిత్రులంతా ఆది వారం ఆమె స్వగృహంలో మెమెంటో, శాలువాతో సత్కరించారు. మోక్షిత ప్రస్తుతం ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.